# మేడారం పరిరక్షణే ధ్యేయం



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 23 | జనవరి, 2026 | పేజీలు :08

# మేడారంను సందర్శించిన సిపిఐ నేత నారాయణ

నారాయణను సత్కరించిన
రాష్ట్ర మంత్రి సీతక్క
సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో
ముందుకు సాగాలి
సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్
డాక్టర్ కె నారాయణ







**ప్రజాపక్షం/ములుగు:**సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ గురువారం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను సందర్శించారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన సిపిఐ శతవసంతాల బహిరంగసభ, పార్టీ జాతీయ కార్యవర్గ, కౌన్సిల్ సమావేశాలలో పాల్గొన్న అనంతరం నారాయణ పార్టీ నాయకులతో కలిసి మేడారం సందర్శించారు. తొలుత ములుగు జిల్లా కేంద్రంలో డాక్టర్ కె నారాయణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క నారాయణను శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తాడ్వాయి మండలంలోని మేడారాన్ని నారాయణ సందర్శించి లక్షలాది మంది దర్శించుకునే జాతర ప్రాంతాన్ని పరిశీలించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జాతర పునరుద్ధరణ పనులను పరిశీలించి భక్తులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ కె నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.251 కోట్లు ఖర్చు చేసి జాతర పునరుద్ధరణ పనులు చేపట్టడం హర్షణీయమని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని సూచించారు. ఆసియా ఖండలంలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారంకు కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం నిధులను కేటాయించకపోవడం సరి కాదని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న జాతర పట్ల వివక్ష కేంద్రానికి సరికాదని సూచించారు. సమ్మక్క సారలమ్మలు స్వేచ్ఛా సమానత్వం కోసం, శాంతి, ఐక్యమత్యం కోసం పోరాడిన వీరవనితలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి విజయ సారధి, వరంగల్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె బాష్మియా, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, ములుగు జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, నాయకులు గన్నారపు రమేష్, బాషబోయిన సంతోష్, దండు లక్ష్మణ్, ఓర్సు రాజు, అక్బర్ పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి సీతక్క**

ములుగు పట్టణ కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహిళా కమ్యూనిటీ నూతన భవనాన్ని, ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ వారికి నూతనంగా నిర్మించిన ఈద్గా ప్లాట్ ఫామ్ సుమారు రూ.15లక్షలతో నిర్మాణాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం పనిచేస్తుందని మహిళల కోసం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని ప్రతి ఒక్కరూ మహిళా సంఘాల్లో చేరాలని మంత్రి సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ముస్లిం మైనార్టీల కోసం పలు సంక్షేమాభివృద్ధి పనులను చేస్తున్నామని రాబోయే రోజుల్లో మైనారిటీ వారి కోసం మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ప్రజా ప్రతినిధులు, మైనార్టీ సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

# కుంభకోణంపై ప్రశ్నిస్తే సిట్ నోటీసులు ఇస్తుండ్రు

ఎన్ని నోటీసులు ఇచ్చిన ప్రజలకోసం ప్రశ్నిస్తాం
మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



**ప్రజాపక్షం/మెదక్ :**రాష్ట్ర ముఖ్యమంత్రికి హామీలు అమలు చేయడం చేతకాక, బొగ్గు కుంభకోణంపై ప్రశ్నించినందుకు ప్రజల దృష్టి మళ్లించేందుకు మొన్న నాకు నోటీసులు,నిన్న కేటీఆర్ కు రేవంత్ రెడ్డి సిట్ నోటీసులు పంపిస్తున్నాడని, ఎన్ని నోటీసులు ఇచ్చిన,కేసులు పెట్టినా ప్రజల కోసం పని చేస్తాం తప్ప భయపడే ప్రసక్తే లేదని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు స్పష్టం చేశారు.మెదక్ పట్టణాన్ని 40 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేస్తే, దశాబ్దాల మెదక్ జిల్లా కలను సాకారం చేసి,మెడికల్ కాలేజీ, రైలు, కలెక్టరేట్,ఎస్పీ ఆఫీస్, 100 పడకల ఆసుపత్రి,మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, మైనార్టీ స్కూల్స్, రైతు బజార్, గ్రంథాలయం, షాదీఖానా అన్ని ఇచ్చి అభివృద్ధి పథంలో నడిపించింది కేసీఆర్ అయితే, అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మెదక్ ను ఆగం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు. కాంగ్రెస్ పుణ్యమా అని మెదక్ జిల్లాలో క్రాప్ హాలిడే వచ్చిందన్నారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ గార్డెన్ లో జిల్లా అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు,పలువురు నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి, జిల్లా ఇన్చార్జ్ ఫారుక్ హుస్సేన్, సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి,బట్టి జగపతి,నాగేష్, మల్లికార్జున్ గౌడ్, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, జీవన్ రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కేసీఆర్ రైతుబంధు నిధులు నాట్లకు ఇస్తే, రేవంత్ రెడ్డి కేవలం ఓట్ల కోసమే డబ్బులు ఇస్తున్నారని తెలిపారు. ట్రాఫిక్ చలాన్ల పేరుతో ప్రజల బ్యాంక్ అకౌంట్ల నుండి డబ్బులు కట్ చేస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారని,నువ్వు ముఖ్యమంత్రివా లేక సైబర్ నేరగానివా అని హరీష్ ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ పాలన చూసి ప్రజలకు వ్యతిరేకత వచ్చిందని, బిఆర్ఎస్ ను చూస్తే కాంగ్రెస్ పార్టీలో గుబులు పుడుతుందన్నారు. మాజీ ఎమ్మెల్సీలు సుభాష్ రెడ్డి, ఫారూఖ్ హుస్సేన్ లు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి థత్యమని, నాయకులు బిఆర్ఎస్ లో చేరడం సంతోషకరమైన విషయమన్నారు. అనంతరం నాయకులు తిరుపతి రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, జీవన్ రావు లు మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుతుందన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి అన్ని వార్డులలో బిఆర్ఎస్ నేతలను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు మెదక్ పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్
స్నేహ శబరీష్



**ప్రజాపక్షం/హనుమకొండ :** జిల్లాలోని ప్రభు త్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులు రా బోయే వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించేలా అన్ని స్థాయిల అధికారులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో పదో తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థుల ఫలితాల మెరుగుదలపై ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది పదో తరగతి ఫలితాలను పాఠశాలల వారీగా సమీక్షించి, ప్రస్తుత విద్యా సంవత్సరంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమని, ఈ నేపథ్యంలో ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు.ఆంగ్ల భాషలో విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడేలా, రాసేలా ప్రోత్సహించాలని సూచి ంచారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న స్టూడెంట్ వెల్నెస్ ప్రోగ్రాంను సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడాలని తెలిపారు. 9వ, 10వ తరగతులు చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రాథమిక స్థాయిలో అమలవుతున్న ఎన్‌రిచ్ ఇంగ్లీష్ ప్రోగ్రాంను సమర్థంగా నిర్వహించి, విద్యార్థులు ఆంగ్లంలో ప్రావీణ్యం సాధించేలా తీర్చిదిద్దాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ గత ఏడాది పదో తరగతి ఫలితాలు, పాఠశాలల వారీ విద్యార్థుల సంఖ్య, ప్రస్తుత విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థుల వివరాలు, సబ్జెక్టుల వారీగా బోధనా పురోగతిపై సమగ్ర నివేదికను అందించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కంట్రోలర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ శ్రీమతి భువనేశ్వరి, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ, జిసిడివో సునీత, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మహేష్, ఏఎస్సీ రఘుచంద్రారావు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభం

### నేడు జనగామకు మంత్రి సీతక్క
### మున్సిపల ఎన్నికలపై కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం

**ప్రజాపక్షం/జనగామ :**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) శుక్రవారం జనగామకు రానున్నారు. జనగామలో పలు అభివృద్ధి కార్యక్ర మాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడంతో పాటు రాబోవు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారు. ఇందు కోసం జిల్లా యంత్రాంగం పూర్తి ఏర్పాట్ల చేసింది. మంత్రి సీతక్క ఉదయం 10 గంటలకు పాలకుర్తిలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద శ్రీసోమేశ్వరే లక్ష్మి నర్సింహ్మస్వామి పంక్షన్‌హాల్‌ను ప్రారం భించి మహిళా సమాఖ్యలు అప్పగించనున్నారు. 11.15 గంట లకు జనగామ చేరుకొని జనగామ బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన పౌండేషన్, శిల్పాలను ఆవిష్కరిస్తారు. 11.25 గంట లకు జనగామ మున్సిపాల్టీ పరిధిలోని బస్టాండ్ చౌరస్తా జంక్షన్ వద్ద గల శిల్పాలను ఆవిష్కరిస్తారు. అక్కడే పలు అభి వృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. బతుకమ్మ కుంట వద్ద



బతుకమ్మ కుంటలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులను ప్రారంభింస్తారు. 11.55 గంటలకు ఆర్అండ్‌బి అతిథిగృ హంలో బంగ్లాను ప్రారంభిస్తారు. 12.05 గంటలకు జనగామ మున్సిపాల్టీ పరిధిలోని వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌ను ప్రారంభి స్తారు. 12.15 గంటలకు బతుకమ్మ కుంట పనులు ప్రారం భించి బచ్చన్నపేటకు వెళ్తారు. అక్కడ 1.05 గంటలకు కేజీబీ వీని ప్రారంభిస్తారు. తరిగొప్పులలో పిహెచ్‌సి సబ్ సెంటర్‌కు శంకుస్థాపన చేస్తారు. ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో బిజి బిసిగా గడపనున్నారు.

**సాయంత్రం ఎన్ఎంఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ శ్రేణుల సమావేశం :**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంత్రి సీతక్క శుక్రవారం సాయంత్రం ఎన్ఎంఆర్ గార్డెన్‌లో జరిగే పార్టీ శ్రేణుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. మున్సి పల్ ఎన్నికల భువనగిరి పార్లమెంట్ ఇంఛార్జీగా ఉన్న సీతక్క పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేస్తారు. మంత్రి సీతక్కతో పాటు భువనగిరి పార్ల మెంట్ సభ్యులు చామల కిరన్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ధన్వంతి, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలు హాజరు కానున్నారు.

**పనులను పరిశీలించిన కలెక్టర్**

శుక్రవారం జనగామ జిల్లాలో జరిగే అభివృద్ధి పనుల ప్రారం భోత్సవంలో సీతక్క పాల్గొననున్న నేపధ్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ గురువారం ఆయా అభివృద్ధి పనులను పరి శీలించారు. బైపాస్ వద్ద దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాలను , బస్టాండ్ ప్రాంతంలోని సూర్య నమస్కారాల విగ్రహాలను, బతుకమ్మ కుంటలోని ఎపెన్ జిమ్, పంచతంత్ర పార్కు, ఇండిగ్రేటెడ్ వెజ్ , నాన్ బెజ్ మార్కెట్‌ను కలెక్టర్ పరిశీలించారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్ పింకేష్‌కుమార్, ఆర్డిఓ గోపిరాం, ఆర్అండ్‌బి ఈఈ, మున్సిపల్ కమీషణర్, డిఈ, ఎఈలు పాల్గొన్నారు.

## 'ప్రజాపక్షం' క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ప్రజల ఆదరణ కలిగిన పత్రిక ప్రజాపక్షం అని పోతారం గ్రామ సర్పంచ్ సుంకు అంజయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తాలో ప్రజాపక్షం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ ప్రజల గొంతుగా వినిపిస్తున్న ఏకైక పత్రిక ప్రజాపక్షం అని అన్నారు. నిజాలను నిర్భయంగా రాసి ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి ప్రజావారధిగా తీసుకువెళుతుందన్నారు. ప్రజా సమస్యలపై పరిష్కారానికి దోహదపడే విధంగా ప్రజాపక్షం పత్రిక మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిలువేరు లింగం, దామెర ప్రభుదాస్, మధుసూధన్‌రెడ్డి, సురేందర్, సత్తయ్య, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

## 'రమణన్న బస్తీబాట' కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/భూపాలపల్లి:**భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు ఆకుదారివాడ, ఫకీర్ గడ్డలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపాలిటీ విషయానికి వస్తే మనం అక్కడ కేవలం మాటలకే పరిమితం కాలేదని,మున్సిపాలిటీని తీసుకురావడం మాత్రమే కాదు 30వార్డులో అన్ని రోడ్లు, సైడ్రైన్ లు, సెంట్రల్ లైటింగ్ వంటి మెరుగైన వసతులు, ప్రతి ఇంటికి మంచినీటి వసతి తో పాటు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. అబ్బద్దాల పునాదులపై నిలిచిన కాంగ్రెస్ పార్టీని పునాదులు కదిలించాలి అంటే మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి మీ అందరి కోసం పనిచేసే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న వరిధాన్యాల దోపిడీపై న్యాయ సమీక్ష

### తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి

**ప్రజాపక్షం/గూడూరు/కొత్తగూడ;** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం కోమట్లగూడెం మొక్కజొన్న ,వరి ధాన్య కేంద్రలలో జరిగిన దోపిడి పై న్యాయ సమీక్ష చేసి రైతులకు న్యాయం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి డిమాండ్ చే శారు.గురువారం మహబూబాబాద్ జిల్లా గంగారం మ ండల కోమట్ల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో పెద్ద ఎ ల్లాపురం గ్రామంలో ఆదివాసి రైతులు పండించిన మొక్కజొన్న, వరి ధాన్యంపై జరిగిన అవినీతిపై మీడి యా సమక్షంలో ప్రశ్నించారు.ఈసందర్భంగా తుడుం దె బ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిండెంట్ ఆగబోయిన రవి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధార్యం కోనుగోలు కేం ద్రం పెద్ద ఎల్లాపురంలో రైతులు మొక్కజొన్న మగ ఆసెంటర్ నుండి నడిపిస్తున్న గుండ గాని శ్రీను ఇష్టరాజ్యంగా ఒక్కో రైతుకు రెండు నెంచి మూడు క్వింటాల తక్కువ ఆన్ లైన్‌లారీ లోడులో ఆధాన్యాన్ని సంబంధించి సొంత కుటుంబ సభ్యల పే రిట సదర్ సెంటర్ నిర్వహణదారుడు ఏ డు లేదా ఎనిమిది క్వింటాలు ఆన్లైన్ చేసుకోవడం జరిగిందని లక్షల రూపాయలు అభయం శుభం తెలియని అమాయకులు గిరిజనులను మోసం చేసి ఇష్టం వచ్చినట్టుగా దోచుకున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టి విచార ణ చేపించి నష్టబోయిన రైతులకు రికవరీ చేసి న్యాయం చే యాలని లేని పక్షంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమం చేస్తామని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆటబోయిన రవి డిమాండ్ చే శారు.

## హత్య కేసులో భార్యతో సహా ఇద్దరు కొడుకులకు యావజ్జీవ కారాగార శిక్ష

**ప్రజాపక్షం/జనగామ :**ఆస్తి తగాదాలో తన ఇద్దరు కుమారులతో కలిసి భర్తను రోకలి బండతో కొట్టి అతి దారుణంగా హత్య చేసిన కేసులో భార్యతో పాటు ఒద్దరు కొడుకులకు యాజవజీవ కారాగారా శిక్ష విధిస్తూ గురువారం జనగామ కోర్టు తిర్పు వెల్లడించింది. ఈ సంఘటనలకు సంబందించి పాలకుర్తి సిఐ తెలిపిన వివరాల ప్రకారం 2017 జులై 9వ తేదీన పాలకుర్త మండలంలోని కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన బూర్గుల ప్రభాకర్ (58)కి భార్య బూర్గుల పూలమ్మ మనస్పర్థలు వచ్చాయి. 13 సంవత్సరాలుగా ఇద్దరు వేరువేరుగా జీవిస్తున్నారు. పెద్దమనుష్యుల సమక్షంలో పంచాయతీ జరగగా మృతుడు భార్యతో కలిసి జీవిస్తున్నాడు. ఇద్దరి మధ్య గొడవలు తగ్గలేదు. నిత్యం గొడవలు ఎక్కువ కావడంతో తన ఇద్దరు కొడుకులు భూర్గుల మురళి, భూర్గుల శ్రీకాంత్‌తో కలిసి 2017 జులై 9న ముగ్గురు కలిసి రోకలి బండతో కొట్టి చంపారు. మృతుడి తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కొడకండ్ల పోలీసులు అప్పటి సిఐ కరుణాసాగర్‌రెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ ధర్యాప్తు చేపట్టి సాక్షాదారాలతో ముగ్గురు నిందితులపై చార్జ్‌షీట్ సమర్పించారు. ప్రస్తుత పాలకుర్తి సిఐ వి జానకిరెడ్డి, ప్రస్తుత కొడకండ్ల ఎస్ఐ సిహెచ్ రాజులు, కోర్టు కానిస్టేబుల్ నరేస్‌లు కోర్టులో సాక్షులను హాజరుపర్చడంతో పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరిశ్చంద్రప్రసాద్ బాధితుల తరుపుల వాధనలు వినిపించారు. కాగా గురువారం మృతుడి భార్య పూలమ్మ, కొడుకులు మురళి, శ్రీకాంత్‌లకు యావజ్జీవ శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. జీవిత ఖైదీతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమీషర్ సన్‌ప్రీత్‌సింగ్, జనగామ డిసిపి రాజమహేంద్రనాయక్ పోలీసులకు అభినందించారు.

## ఎస్సార్ యూనివర్సిటీకి గ్లోబల్ గుర్తింపు

**ప్రజాపక్షం/వరంగల్ :** వరంగల్‌లోని ఎస్సార్ యూనివర్సిటీ (ఎస్సార్ యూ) టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్ఈ) వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ బై సబ్జెక్ట్–2026లో విశేష ఘనత సాధించింది. కంప్యూటర్ సైన్స్ విభాగంలో గ్లోబల్ ర్యాంక్ 601–800, జాతీయ ర్యాంక్ 21, అలాగే ఇంజినీరింగ్ విభాగంలో గ్లోబల్ ర్యాంక్ 601–800, జాతీయ ర్యాంక్ 18ను సాధించింది. ఈ ర్యాంకింగ్స్‌ను ఈ నెల 21న విడుదల చేశారు.ఇంతకుముందు ఎస్సార్ యూనివర్సిటీ టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్–2026లో గ్లోబల్ ర్యాంక్ 801–1000, జాతీయ ర్యాంక్ 28ను పొం దింది. ఈ ఘనతతో దేశంలో గ్లోబల్ ర్యాంక్ సాధించిన అతి పిన్న వయసు విశ్వవిద్యాలయాల్లో ఎస్సార్ యూ ఒ కటిగా నిలిచింది.టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యా ంకింగ్స్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థలను బో ధన, పరిశోధన, సైటేషన్లు, అంతర్జాతీయ దృష్టికోణం, ప రిశ్రమ ఆదాయం వంటి ఐదు ప్రధాన ప్రమాణాల ఆధారంగా అంచనా వేసే అత్యంత విశ్వసనీయ ర్యాంకింగ్స్‌గా గుర్తింపు పొందాయి.ఈ సందర్భంగా ఎస్సార్ యూనివర్సిటీ ఛాన్సలర్ ఏ. వరదా రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విద్య, నైపుణ్యాధారిత బోధన, అధ్యాపకుల అభివృద్ధి, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్, కోర్ ఇంజినీరింగ్ రంగాల్లో జరుగుతున్న ప్రభావవంతమైన పరిశోధనల ఫలితంగానే ఈ ర్యాంకింగ్ సాధ్యమైందన్నారు.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దీపక్ గార్గ్ మాట్లాడుతూ, అకడమిక్స్, పరిశోధన, మౌలిక వసతులు మరియు గ్లోబల్ ప్రమాణాలకు అనుగుణంగా ఎస్సార్ యూనివర్సిటీ సాధిస్తున్న నిరంతర పురోగతికి ఈ గుర్తింపు నిదర్శనమన్నారు. అంతర్జాతీయ అనుభవం కలిగిన అధ్యాపకులు, ఆధునిక సదుపాయాలు, బలమైన పరిశోధనా సంస్కృతి ఈ విజయానికి ప్రధాన కారణాలన్నారు.ఎస్సార్ యూనివర్సిటీలో వ్యవసాయం, బిజినెస్, కంప్యూటర్ సైన్స్,ఏఐ ఇంజినీరింగ్, సైన్సెస్, హ్యూమానిటీస్ అనే ఐదు స్కూల్స్ ఉన్నాయి.

ఇప్పటివరకు 6,000కు పైగా డబ్ల్యూఓస్/స్కోపస్ ఇండెక్స్‌ఎడ్ పరిశోధనా ప్రచురణలు, 800కు పైగా ఖ్యూ1 పేపర్లు, 1,500కు పైగా పేటెంట్ ప్రచురణలు,95 పేటెంట్ మంజూర్లు, రూ. 10 కోట్లకు పైగా పరిశోధనా నిధులు సాధించింది. ఎస్సార్ ఇన్నోవేషన్ ఎక్స్ఛేంజ్ (ఎస్సార్ ఐఎక్స్) ద్వారా 170కు పైగా స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం అందిస్తోంది.150కు పైగా రిక్రూటింగ్ కంపెనీలతో పాటు, మైక్రోసాఫ్ట్ నుండి రూ. 51 లక్షల వార్షిక ప్యాకేజ్ వంటి అత్యున్నత ప్లేస్‌మెంట్‌ను ఎస్సార్ యూ సాధించింది.ఈ గ్లోబల్ గుర్తింపు ద్వారా నాణ్యమైన ఉన్నత విద్యలో భారతదేశం ప్రపంచ స్థాయిలో ఎదుగుతున్నదానికి ఎస్సార్ యూనివర్సిటీ మరో ఉదాహరణగా నిలిచింది.

## సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన భూక్య లలితకు సీఎం రిలిఫ్ ఫండ్ ద్వారా 16వేల రూపాయలు గల చెక్కును గ్రామపార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్‌నాయక్ బానోత్ వీరన్న బానోత్ హరిలాల్ బాదవత్ వెంకన్న దేవిసింగ్ ఆనంద్ శ్రీను అనిల్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ బాలికల గురుకులంలో అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ములుగు:**ములుగు మండలంలోని దేవగిరిపట్టణంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో అడ్మిషన్ల కొరకు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీలత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల ఐదవ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఐదవ తరగతిలో 80 సీట్లకు గాను 51 సీట్లు ముస్లిం మైనారిటీలకు ఐదు సీట్లు, క్రిస్టియన్ మైనార్టీలకు ఒక సీటు, జైనులకు ఒక సీటు, సిక్కులకు ఒక సీటు, బౌద్ధులకు ఒక సీటు, పార్శీలకు అలాగే బిసిలకు 10 సీట్లు , ఎస్‌సిలకు ఐదు సీట్లు, ఎస్‌టిలకు మూడు సీట్లు, ఓసిలకు రెండు సీట్లు ఉంటాయన్నారు. అలాగే 6, 7, 8 తరగతులలో బ్యాక్ లాగ్ ఖాళీలకు ముస్లిం మైనారిటీలు మాత్రమే అర్హులన్నారు. తల్లిదండ్రులు http:tgmreis Telangana.cgg.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9398019134, 7396194275, 9701907575 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి మక్బూల్ పాషా, ఎండి సర్వర్ ఆహ్మద్, ఎండి హాజీ పాషా, ఎస్‌కె ముజామిల్, తదిరతులు పాల్గొన్నారు.

## స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:** మండలంలోని సూరారం శివారులో ఏర్పాటు చేస్తున్న రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్‌లో స్థానిక యువతి యువకులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, మండల కేంద్రంలో రిలయన్స్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ స్థాపించడం హర్షణీయమైన విషయమేనని అన్నారు. అయితే ఉపాధి అవకాశాలు లేక ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న స్థానిక యువతను విస్మరించకూడదని స్పష్టం చేశారు. వారి విద్యార్హతలు నైపుణ్యాలను బట్టి ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత కంపెనీ యాజమాన్యంపై ఉందని పేర్కొన్నారు.అలాగే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ కూడా ఈ విషయంలో చొరవ తీసుకొని కంపెనీ యాజమాన్యంతో చర్చించి స్థానిక మండలానికి చెందిన యువతి యువకులకే ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు కల్పించేలా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే పరిశ్రమల స్థాపనకు ప్రజల మద్దతు మరింత బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## సిఎం కప్పు ఆటలు ప్రారంభం..

**నడికూడ/ప్రజాపక్షం:** క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తలపెట్టిన సీఎం కప్పు 2026 క్రీడ పోటీలు నడికూడ మండల కేంద్రంలో అట్టహాసంగా ప్రారంభమయ్యా యి, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ కుడ్ల మలహల్‌రావు ఆధ్వర్యంలో సీఎం కప్ గ్రామ స్థాయి క్రీడల పోటీలను ప్రారంభించారు.సర్పంచ్ కుడ్ల మలహల్‌రావు మాట్లాడుతూ యువకులు,మహిళలు,చిన్నారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా అవకాశాలను కల్పించడం ఈ క్రీడల ప్రధాన ఉద్దేశ్యమని చదువుతో పాటు క్రీడలు ఉంటే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు టీమ్ వర్క్ గురించి నేర్చుకుంటారని క్రీడాకారులకు సూచించారు.యువత,చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ ,ఉప సర్పంచ్ సంపత్,గ్రామ కార్యదర్శి భిక్షపతి,గ్రామ పాలకవర్గం,చందు,యుగేందర్, యువత,క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఒబిసి కార్యవర్గ సమావేశంలో తవుటం ఝాన్సీ

**ప్రజాపక్షం/కమలాపూర్:**హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగిన రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సమావేశంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ పాల్గొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే కుట్రను చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బిసిల అభ్యున్నతి కోసం చేస్తున్న కార్యకలాపాలను భవిష్యత్తులో బిసిల అభ్యున్నతి కోసం చేయబోవు కార్యక్రమాల గూర్చి చర్చించారు.

## చీఫ్ ప్లానింగ్ అధికారులతో ఎంపి కడియం కావ్య సమీక్ష

**ప్రజాపక్షం/హనుమకొండ :** వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గురువారం హనుమకొండ కలెక్టరేట్ లోని ఎంపీ ఛాంబర్‌లో చీఫ్ ప్లానింగ్ (సీపీఓ) అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల కోసం ఎంపీ నిధుల నుండి మొత్తం రూ. 8 కోట్ల 30 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇచ్చిన తేదీ నుంచి మూడు నెలల లోపు పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో పనులు రద్దు చేయాలని అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ఎంపీ నిధుల ద్వారా చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి సంబంధించిన పురోగతి వివరాలు తప్పనిసరిగా పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని, ప్రజలకు పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. పనుల అమలులో ఎలాంటి టెక్నికల్ సమస్యలు తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు.నియోజకవర్గంలోని మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, ఆరోగ్యం, విద్య వంటి రంగాలతో పాటు ప్రజలకు ప్రత్యక్షంగా మేలు చేసే కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత కాలపరిమితిలోనే పనులు పూర్తయ్యేలా కఠినంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో అధికారులు ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు, పెండింగ్ ప్రాజెక్టుల స్థితి, భవిష్యత్తులో అమలు చేయనున్న ప్రణాళికలను ఎంపీకి వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని చీఫ్ ప్లానింగ్ అధికారులు సత్యనారాయణ రెడ్డి, చంద్రకళ, కొట్యా నాయక్, బాబురావు, పంచాయతీరాజ్ అధికారులు ఆత్మా రామ్, రమేష్ బాబు, కిషన్, సతీష్ బాబు, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారి కిషన్, డిడబ్ల్యూఓ రాజమణి, మిషన్ భగీరథ అధికారి శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్ర సందర్శన

**ప్రజాపక్షం/హనుమకొండ :** వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి శాస్త్రవేత్తలతో సమావేశమై, వ్యవసాయ పరిశోధనల ప్రగతి, రైతులకు అందిస్తున్న సాంకేతిక సహాయం, కొత్త పంటల అభివృద్ధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా పత్తి, వరి వంటి అవసరమైన పంటల సాగు వివరాలు, పంటలు లాభసాటిగా ఉండేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై శాస్త్రవేత్తల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని రైతుల అవసరాలకు అనుగుణంగా పరిశోధనలను మరింత ప్రయోజనకరంగా రూపొందించాలని, శాస్త్రవేత్తలు–రైతుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని సూచించారు. వ్యవసాయ రంగం బలోపేతం కావాలంటే పరిశోధన ఫలితాలు నేరుగా రైతుల వరకు చేరాల్సిన అవసరం ఉందని ఎంపీ పేర్కొన్నారు. అలాగే వరంగల్‌లోని టెక్ స్టైల్ రంగానికి అనుసంధానంగా ఇక్కడ పండించిన పత్తిని వినియోగించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఉమా రెడ్డి, అగ్రికల్చర్ కాలేజీ ప్రిన్సిపల్ రవీందర్ నాయక్, శాస్త్రవేత్తలు, మాజీ కార్పొరేటర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యుత్ ఉద్యోగుల డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యుత్తు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, విద్యుత్తు ఉద్యోగ సంఘ ప్రతినిధులతో కలిసి నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, విద్యుత్తు శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధిలోని హసన్ పర్తి గ్రామానికి చెందిన పిట్టల నాగమణి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు) విలువైన ఎల్‌ఓసి కాపీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ ఎల్‌ఓసి ద్వారా హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై



తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.అలాగే వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, లక్షల రూపాయలు ఖర్చయ్యే ప్రైవేట్ ఆసుపత్రుల చికిత్సలకు వెళ్లి అప్పుల పాలుకాకుండా, ప్రభుత్వ నిమ్స్ వంటి ఆసుపత్రుల్లో తాను అందించే ఎల్‌ఓసిల ద్వారా ఉచితంగా మెరుగైన వైద్యం పొందాలని సూచించారు.ఈ సందర్భంగా బాధితురాలు పిట్టల నాగమణి గారి కుటుంబ సభ్యులు, ఆపద్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, 66 డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచి పుల్ల రవీందర్, గరిగా రాజు, జన్ను అశోక్, జన్ను రమేష్, రామంచ ఐలయ్య, మార్కెట్ డైరెక్టర్ జాడి రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని మంత్రి సీతక్కకు వినతి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్క పర్యటన సందర్భంగా గురువారం సర్పంచుల శిక్షణ కేంద్రం వద్ద మంత్రి సీతక్కను మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ సర్పంచ్ సరిత మర్యాదపూర్వకంగా కలిసి మద్దులపల్లిలో అంగన్వాడి కేంద్రానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. మద్దులపల్లి గ్రామానికి అంగన్వాడి కేంద్రం మంజూరైన గాని భవన నిర్మాణానికి సరైన స్థలం లేకపోవడంతో భవన నిర్మాణం నిలిచిపోయిందని ఆమె మంత్రికి వివరించారు. అంగన్వాడి కేంద్ర భవనం నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రంలో కోరారు. అనంతరం మంత్రి సీతక్కను సర్పంచ్ సరిత శాలువాతో సన్మానించారు.

## ఇందిరా మహిళాశక్తి ఫంక్షన్‌హాల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి ఎస్ఎల్ఎఫ్ ఫంక్షన్‌హాల్ పరిసరాలను గురువారం ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పరిశీలించారు. నేడు రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ భవనం మహిళా సాధికారతకు, స్వయం ఉపాధి కార్యక్రమాలకు కేంద్రంగా నిలవాలన్నారు. మహిళా సంఘాలకు ఈ భవనం పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా నిర్వహణ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సరస్వతి, ఎంపీడీవో వేదవతి, కాంగ్రెస్ నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, అధికారులు తదితరుల పాల్గొన్నారు.

**ఏర్పాట్లను పరిశీలించిన డిసిపి**

శుక్రవారం జనగామకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్రనాయక్ పరిశీలించారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని, పరిమితి మేరకే నాయకులు వచ్చేలా చూడాలన్నారు.

## వాహనదారులకు హెల్మెట్లు బహూకరించిన డిసిపి



**ప్రజాపక్షం/జనగామ** :రోడ్ సేఫ్టీపై వాహనదారులకు అవగాహన కల్పిస్తూ పలువురికి జనగామ డిసిపి రాజమహేంద్రనాయక్ హెల్మెంట్లు బహుకరించారు. గురువారం ఆర్‌టిసి చౌరస్తాలో హెల్మెట్లు బహుకరించి వాహనదారులు పాటించాల్సిన నిబంధనలు వివరించారు. ప్రతి వాహనదారుడు తప్పక హెల్మెంట్ ధరించాలని, టూ వీలర్ నడిపించే వారు తప్పక ధరించాలన్నారు. హెల్మెంట్ ధరించకపోవడం వలన ప్రమాదం జరిగే మరణించే అవకాశాలు ఉంటాయన్నారు. ఇప్పటి వరకు జరిగే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా హెల్మెంట్ లేకపోవడం వలనే జరుగుతున్నాయన్నారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించి, రాంగ్ రూట్‌లో వెల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, మొబైల్ ఫోన్ లేకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి పండరీ చేతన్, సిఐ సత్యనారాయణరెడ్డితో పాటు ఎస్ఐలు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**ప్రజాపక్షం/జనగామ :**బుధవారం రాత్రి భువనగిరి జిల్లా ఆలేరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో జనగామకు చెందిన మహ్మద్ సిజా హీద్, నితిన్‌రెడ్డి అనే ఇద్దరు యువకులు మృతి చెందారు. హైదరాబాద్ నుండి ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనం బుల్లెట్‌పై జనగామకు వస్తుండగా వెనకాల వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. ద్విచక్ర వాహనం చెట్ల పొదల్లో పడడంతో పాటు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను జనగామ చేరియా హాస్పటల్‌కు తరలించగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు వారి కుటుంబీకుల్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అంబులెన్స్‌కు దారి లేకనే వృద్ధురాలి మృతి



**ప్రజాపక్షం/కమలాపూర్:**కమలాపూర్ మండలం గ్రామానికి చెందిన వృద్ధురాలు లచ్చవ్వ తన ఇంటి బాటను అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి బిక్షపతి అన్యాయంగా తన ఇంటి బాటను ఆక్రమించుకోని లచ్చవ్వ కుటుంబం పై దాడి చేయడం జరిగిందని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గన్నారపు సరోజన అన్నారు. ఈ విషయం పై కంపెంట్ ఇచ్చిన పోలీసులు కూడా స్పందించలేదని, దీని ఆసరాగా చేసుకోని వాళ్ళ ఇంటికి వెళ్ళడానికి దారి లేకుండా అడ్డగోడకట్టి ఆక్రమించుకున్నారని అన్నారు. లచ్చవ్వ తన ఇంటి బాట కోసం 6 సంవత్సరాలుగా పోరాటం చేస్తూ ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీ మొదలుకోని తహశీల్దార్, ఆర్‌డివో, ఎంపిడివో, కలెక్టర్, ఎమ్మెల్యేలను అందరిని కలిసినా కూడా తనకు న్యాయం జరగలేదని, ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు అయినా తనకు న్యాయం జరుగుతుందని, మా బాట మాకు ఎవరు ఇప్పిస్తారో వారికే మా ఓట్లు అనే నినాదంతో 3 డిసెంబర్ 2025 నుండి తన ఇంటి దగ్గరే రిలే దీక్షలు ప్రారంభించి 45 రోజులు 17 జనవరి 26 రోజు రాత్రి 1 గంట తర్వాత ఆకస్మికంగా మృతి చెందారు. లచ్చవ్వ ఇంటికి అంబులెన్స్ వెళ్ళడానికి దారి ఉండి ఉంటే బతికి ఉండేదని కుటుంబ సభ్యులు ఆవేదన చెందారు. కనీసం ఇప్పటికైనా గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు పంచాయతీ అధికారులు మా ఇంటికి ఉన్న దారిని ఇప్పంచగలరని రిలే దీక్షలు 51 రోజులుగా కొనసాగిస్తున్నామని తెలిపారు.

## ఎడపల్లిలో టిబి ముక్త్ భారత్ అభియాన్



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని వ్యాధి సోకే ప్రమాదం ఉన్నవారు, లక్షణాలు ఉన్న వారిని గుర్తించి, వారికి ఉచితంగా ఎక్స్‌రేలు, తెమడ పరీక్షలు నిర్వహించారు. స్తానిక సర్పంచి కందగట్ల రాంచందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ప్రధాని మోదీ చేపట్టిన టీబీ ముక్త్ భారత్ లక్ష్యంలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారి జిల్లా టీబీ, హెచ్ఐవీ కోఆర్డినేటర్ రవి గౌడ్, వైద్యులు డాక్టర్ వినీత్ కుమార్ రెడ్డి, సూపర్ వైజర్‌లు రాజేశ్వర్, మాధవి లత, టీబీ సూపర్ వైజర్ అహ్మద్, సాంకేతిక సిబ్బంది, రేడియోగ్రాఫర్ రవి కాంత్, ఉప సర్పంచి గంగాధర్, కౌన్సిలర్ శివ కుమార్, సాయి కిరణ్, ప్రశాంత్, వైద్య ఆరోగ్య సిబ్బంది, స్తానిక నాయకులు పాల్గొని, ప్రజలకు అవగాహన కల్పించారు.

## ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో పార్కింగ్ ఏరియాను అభివృద్ధి చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో పార్కింగ్ ఏరియాను అభివృద్ధి చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా బాలసముద్రంలో నిర్వహిస్తున్న వెహికల్ షెడ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వాహనాల మరమ్మత్తులలో వేగం పెంచాలని, వెహికల్ షెడ్‌లో గల స్థలంలో వాహనాలను నిలపడానికి పార్కింగ్ ఏరియాను అభివృద్ధి చేయాలని అంతే కాకుండా వాహనాలు మరమ్మత్తులు చేయడానికి కొంత స్తలాన్ని కేటాయించి రిపేరింగ్‌లు వేగంగా జరిగేలా చూడాలని షెడ్‌లో చెత్తను సోర్స్ సెగ్రిగేషన్ జరిగేలా చూడాలని మరమ్మత్తుల కోసం షెడ్‌కు వచ్చిన వాహనాల రిపేరింగ్‌లో జాప్యం లేకుండా వెంటనే మరమ్మత్తులు పూర్తి చేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజా రెడ్డి, ఈఈలు రవికుమార్, మాధవిలత, మహేందర్, డిఈలు కార్తీక్ రాజ్‌కుమార్, రాగి శ్రీకాంత్‌తో పాటు సానిటరీ సూపర్‌వైజర్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముసుగుల్లోనే ప్రజాస్వామ్య చిహ్నాలు...

### తొలగించని పంచాయతీ అధికారులు



**ప్రజాపక్షం/నెక్కొండ:**ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని పార్టీ గద్దెలు, జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకుల విగ్రహాలు, పార్టీ కార్యాలయాలకు ముసుగులు వేయడం జరిగింది. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఈ చర్యలు చేపట్టినప్పటికి ఎన్నికల ప్రక్రియ ముగిసి రోజులు గడుస్తున్నా వాటిని తొలగించడంలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రత్యేకించి వరంగల్ జిల్లా పరిధిలోని అనేక గ్రామాల్లో పార్టీ గద్దెలు, విగ్రహాలు ఇప్పటికే నెట్‌లు, గుడ్డలతో కప్పబడిన దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. పర్వతగిరి మండలం చింత నెక్కొండలో అధికారులు వేసిన ముసుగుల్లో దర్శనమిస్తున్న దృశ్యాలు ప్రజాస్వామ్యానికి ప్రతీకలైన నాయకుల విగ్రహాలు ఇలా ముసుగుల్లోనే ఉండిపోవడం ప్రజల్లో అసంతృప్తిని రేకెత్తిస్తోంది. ఎన్నికల సమయంలో ఆదేశాలను కఠినంగా అమలు చేసిన పంచాయతీ అధికారులు, ఎన్నికలు ముగిసిన తర్వాత ఇదే బాధ్యతతో ముసుగులు తొలగించడంలో నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల అమలు ఎన్నికల వరకే పరిమితం కాకుండా అనంతరం కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వెంటనే ముసుగులు తొలగించి సాధారణ పరిస్థితిని పునరుద్ధరించాలని ప్రజాపక్ష సంఘాలు, గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గురుకులాల్లో నాణ్యమైన విద్య

### ప్రిన్సిపల్ సముద్రాల సరిత



**ప్రజాపక్షం/రాయపర్తి:**సాంఘిక సంక్షేమ గురుకులాలో ఉచిత భోజన వసతి పాటు నాణ్యమైన విద్యను లభిస్తుందని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల సరిత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాల ఉమ్మడి ప్రవేశ పరీక్షపై ప్రజలకు అవగాహనను కల్పించేందుకు ఉపాధ్యాయులతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ వరకు ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గురుకులాలలో ఐదవ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు ఉచిత, నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం గురుకులాల్లో అన్ని వసతులను కల్పిస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నారని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పెట్టుబడిదారీ పాలకుల విధానాల వల్లే పెరుగుతున్న అసమానతలు

### రాష్ట్ర క్లాసుల ప్రారంభోత్సవంలో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

**ప్రజాపక్షం / దుగ్గొండి :** సమాజ పరిణామ క్రమాన్ని శాస్త్రీయంగా అంచనా వేసిన ఏకైక సిద్ధాంతం మార్క్సిజమేనని, ఆర్థిక అసమానతలు పెరగడానికి పెట్టుబడి దారి పాలకుల విధానాలే కారణమని అందుకు దోపిడీకి గురయ్యే శ్రామికులంతా ఐక్యంగా ప్రజా పోరాటాలను నిర్మించడమే ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)ఎంసిపిఐ(యు) రాష్ట్రస్థాయి సైద్ధాంతిక రాజకీయ శిక్షణ తరగతులు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ వంగల రాగసుధ అధ్యక్షతన దుగ్గొండి మండలం గిర్నిబావిలోని జి.ఆర్. బి కన్వెన్షన్ హాల్ లో గురువారం ప్రారంభం అయ్యాయి. అంతకుముందు పార్టీ జెండాను పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం శిక్షణా తరగతులను ప్రారంభిస్తూ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ రాజకీయాలను చేస్తూ తాత్కాలిక ప్రలోభాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక పెట్టుబడిదారులతో కలిసి దోచుకుతింటున్నారని ఇలాంటి పరిస్థితులను మార్క్స్ ముందే అంచనా వేసి మార్క్సిజాన్ని రాసి సమాజానికి దిక్సూచిగా నిలిచాడని ఆయన చెప్పిన విధంగా పెట్టుబడిదారీ సమాజం తన గొయ్యిని తానే తవ్వుకుంటుందని అన్నట్లుగానే, ఈ క్రమంలో ప్రజా ఉద్యమాలు బలపడకుండా అస్తిత్వ ఉద్యమాలను ప్రోత్సహిస్తూ నిర్బంధం ప్రయోగిస్తూ అధికార పబ్బం గడుపుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో సమాజ పరిణామ క్రమాన్ని సరైన పద్ధతుల్లో అవగాహన చేసుకుని వర్గ సామాజిక ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసే విధంగా కార్యాచరణ రూపొందించు కోవాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 పార్టీ క్యాలెండర్ ను పార్టీ సీనియర్ నాయకులు కోట నరసింహారెడ్డి, వల్లెపు ఉపేందర్ రెడ్డి, నాగెల్లి కొముర‌య్య లతోపాటు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రెడ్డి, హంస రెడ్డి, కుంభం సుకన్య, తుకారాం నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు, కనకం సంధ్య, తుడుం అనిల్ కుమార్, జబ్బర్ నాయక్, కర్ర రాజిరెడ్డి, జిల్లా నాయకులు మాలోత్ సాగర్, చుంచు జగదీశ్వర్, ముక్కెర రామస్వామి, కొత్తకొండ రాజమౌళి, సింగతి మల్లికార్జున్ లు కలిసి ఆవిష్కరించారు.

## టియుడబ్ల్యూజే (ఐజేయూ) డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** టియుడబ్ల్యూజే (ఐజేయూ) వరంగల్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో నేడు డైరీ ఆవిష్కరణ కార్యక్రమం వరంగల్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి సమాజానికి మధ్యలో వారదిగా ఉన్న జర్నలిజం పాత్ర గొప్పది.ఇందులో మెరుగైన జర్నలిజం కోసం యూనియన్ల బాధ్యత మరి గొప్పదని వ్యా ఖ్యానించారు.ఈరోజు తన చేతుల మీదుగా డైరీఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు.ఇంతటి సుదీర్ఘ చరిత్ర కల్గిన ఇండియన్ జర్నలిస్టు యూనియన్ సేవలు సమాజానికి మరింతగా దోహదపడాలన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రతిఒక్కరు భాద్యతగా ఉండలని అందులో తానుకూడా ముందు వరుసలో ఉంటానని జిల్లా కలెక్టర్ సత్యశారద తెలిపారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ రాం రాంచందర్,ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్, ఉపాధ్యక్షులు మహాదేవుని జగదీష్,సహాయ కార్యదర్శులు బొమ్మగాని సతీష్ కుమార్,చింత నూరి రాజు,బాదవత్ బాలాజీ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అద్యక్షులు కందుల శ్రీధర్, జిల్లా నాయకులు పిన్న శివకుమార్,మహేష్ కుమార్ లు పాల్గొన్నారు.

## ఫైరింగ్ సాధనలో పాల్గొన్న పోలీస్ అధికారులు

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వార్షిక ఫైరింగ్ సాధనలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్మ్‌డ్ రిజర్వ్ విభాగానికి చెందిన పోలీస్ సిబ్బందితో పాటు శాంతి భద్రతలకు చేందిన పోలీస్ అధికారులు గత రెండు రోజులుగా ధర్మసాగర్ మండల కేంద్రం శివారులో ప్రాంతంలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫైరింగ్ రేంజ్‌లో ఫైరింగ్ సాధన చేస్తున్నారు. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌తో పాటు, డిసిపిలు,అదనపు డిసిపిలు, ఏసిపిలు,ఆర్.ఐలు ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోని వివిధ రకా తూపాకులతో సాధన చేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ రాబోవు రోజుల్లో ఈ ప్రాంతాన్ని ఫైరింగ్ సాధన చేసేందుకుగాను మరింత అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం కోసం తీసుకోవల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులతో ముచ్చటించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ ఫైరింగ్ సాధనలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి రివార్డులను అందజేయడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డిసిపిలు అంకిత్ కూమార్,దారా కవిత, రాజమహేంద్రనాయక్,ఏ.ఎస్పీలు చేతన్,శుభం, ట్రైనీ ఐపిఎస్ మనీషా నేహ్రా,అదనపు డిసిపిలు సురేష్‌కుమార్,రవి,రాయల ప్రభాకర్ రావు, శ్రీనివాస్,బాలస్వామి పాల్గొన్నారు

## పతి ఒక్కరూ బాల్య వివాహ నిషేధిత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/వెంకటాపూర్** : ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పేర్కొన్నారు. గురువారం జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుస్గరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలోచైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్‌ప్రచారంలో భాగంగా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పాల్గొని మాట్లాడారు.బాల్య వివాహ నిషేధిత చట్టం గురించి, పోక్సో చట్టం గురించి,విద్య హక్కు చట్టం గురించి, ర్యాగింగ్ చట్టం గురించి,మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు. అలాగే బాల్య వివాహం చేస్తే నేరమని,ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగిన సమాచారం ఇవ్వాలని అదేవిదంగా ఉచిత న్యాయ సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టీ. ప్రభాకర్, ఉపాధ్యాయులు బి. అనిత, టీ. రవి, వి. కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శ్రీనివాస్‌రెడ్డి ఆశీర్వాదం

ప్రజాపక్షం/రాయపర్తి : వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ఎండి యూసఫ్ కూతురు రేష్మా షరీఫ్ వివాహం వర్ధన్నపేటలోని ఏబిఎన్ గార్డెన్స్‌లో జరుగగా గురువారం వివాహ వేడుకలో ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు లేతాకుల రంగారెడ్డి, తాళ్లపల్లి సంతోష్‌గౌడ్, గజవెల్లి ప్రసాద్, గాదె రవీందర్‌రెడ్డి, ఐత రామ్‌చందర్, పోగులకొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, ఐత రవి, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు



రామల సునీత

ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్‌గా రామల సునీత గురువారం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భద్రకాళి శేషు, అధికారులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి ఆలయ అధికారులు క్రాంతి కుమార్, కూచన హరినాథ్, కృష్ణ, నవీన్, శ్యాంసుందర్, ఆఫీస్ స్టాఫ్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దగాపడ్డ ఉద్యమకారుల పక్షాన తెలంగాణ జాగృతి

ప్రజాపక్షం/ నర్సంపేట : దగాపడ్డ తెలంగాణ ఉద్యమకారుల పక్షాన తెలంగాణ జాగృతి అని తెలంగాణ జాగృతి యూత్ రాష్ట్ర కార్యదర్శి తడిగొప్పుల మల్లేష్ అన్నారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో అత్యంత కీలకంగా పని చేసి కుటుంబాలను, వయసును లెక్కచేయకుండా తమ జీవితాలను పణంగా పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులకు పార్టీ సరైన అవకాశాలు ఇవ్వకుండా, మధ్యలో వచ్చిన వారిని అందలం ఎక్కించి పదవులు అనుభవించి స్వార్థ వాళ్లు పార్టీ నుంచి వెళ్లిపోతే దిక్కుతోచని స్థితిలో ఈరోజు పార్టీ ఉందంటే కారణం ఎవరో తెలుసుకోవాలన్నారు. అందుకే దగాపడ్డ ఉద్యమకారులకు అండగా, ప్రశ్నించే గొంతుకగా, ఉద్యమకారుల పక్షాన తెలంగాణ జాగృతి ఉంటుందని ఆపార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్న ఉద్యమ కారులకు, యువత, మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ తెలంగాణ జాగృతి తమ నైతిక మద్దతును ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో జాగృతి యూత్ కార్యకర్తలు పూర్ణ చందర్, శరత్, మణికంఠ, శిరీష, కావేరి, రచన, పూజిత, రేష్మ, పవిత్ర, గీతాంజలి, శ్రీనివాస్, విష్ణు వర్ధన్, కృష్ణభరత్, మహేష్, అరవింద్ పాల్గొన్నారు.

## జిపిఓల సంతకాలపై ప్రత్యేక పెన్ కలర్ జిఓలు లేవు

ప్రజాపక్షం/నెక్కొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు కొత్తగా కేటాయించిన జీపీ ఓలు ఏ రంగు పెన్‌తో సంతకం చేయాలన్న అంశంపై ఇప్పటి వరకు ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వులు (జీవోలు) జారీ చేయలేదని స్పష్టమవుతోంది. ప్రస్తుతం కొన్ని గ్రామ పంచాయితీల్లో జీపీ ఓలు బ్లూ లేదా గ్రీన్ పెన్‌లతో సంతకాలు చేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి. అయితే పెన్ కలర్ ఆధారంగా సంతకాన్ని అమాన్యంగా ప్రకటించాలన్న నిబంధన ప్రభుత్వ జీవోలలో ఎక్కడా లేదని అధికారులు చెబుతున్నారు. సాధారణ పరిపాలనా ఆచరణ ప్రకారం చట్టబద్ధమైన సర్టిఫికెట్లు, అధికారిక ఆదేశాలపై బ్లాక్ పెన్‌తో సంతకం చేయడం ఉత్తమ పద్ధతిగా కొనసాగుతుంది. అయినప్పటికి, బ్లూ లేదా గ్రీన్ పెన్‌తో చేసిన జీపీ ఓల సంతకాలు చెల్లవని చెప్పే స్పష్టమైన జీవో మాత్రం లేదు. పెన్ కలర్ కంటే సంతకం చేసిన అధికారి హోదా, అధికారిక ముద్ర(సీల్), తేదీ ప్రధానమని, ఇవి సరిగ్గా ఉంటే పత్రాలు చెల్లుబాటు అవుతాయని పరిపాలనా వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. గ్రామ పంచాయితీలలో జీపీ ఓల సంతకాలు ఎలాంటి మిస్ యూస్ కాకూడదని కొందరు జాగ్రత్త పడుతున్నారని సమాచారం. అందుకోసం నెక్కొండ మండలంలోని ఓ రామ జిపిఓ ముందుకు జాగ్రత్తగా డిప్యూటీ తహసీల్దార్లు వాడే కలర్ పెన్ జిపి ఓలు వాడుతున్నారు.

## మాదన్నపేట అభివృద్ధి బిజెపితోనే సాధ్యం



వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజాపక్షం/నర్సంపేట : మాదన్నపేట అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీలోని 1వ వార్డు మాదన్నపేటలో కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన దొంతరబోయిన రమేష్ ఆధ్వర్యంలో 25 కుటుంబాలు భారతీయ జనతా పార్టీ చేరారు. వారికి గురువారం గోగుల రాణాప్రతాప్‌రెడ్డి బిజెపి పార్టీ జెండాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కూడా గత 12 సంవత్సరాలుగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సుపరిపాలనకు ఆకర్షితులై కాషాయ పార్టీ కండువా కప్పుకొని భారతీయ జనతా పార్టీ లోకి చేరడం జరుగుతుందన్నారు. మాధన్నపేటలో పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటికలో, డంపింగ్ యార్డ్, సిసి రోడ్లు, విధి దీపాలు, రైతు వేదిక, ఉజ్వల పథకం కింద ఇంటింటికి గ్యాస్ కనెక్షన్, అనేక రకాల పథకాలు అమలు చేసి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసింది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అత్యధికంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి నర్సంపేట గడ్డ మీద కాషాయ జెండా ఎగురవేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రా రెడ్డి, మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి, జూలూరి మనీష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ కోమండ్ల సప్తగిరి,యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పల్లంకొండ శ్రీను, నూనె రంజిత్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, గంధం రాజు, పట్టణ ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్ర బాబు, ఠాకూర్ విజయ్ సింగ్, రాజు కుమార్, కార్యదర్శులు చేను నరేష్, అశోక్, యువ మోర్చా నాయకులు తప్పెట్ల సతీష్, అల్లం నిఖిల్ పటేల్, పుప్పాల కళ్యాణ్, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, యువమోర్చా నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల, ఆస్పత్రి వద్ద రిక్వెస్ట్ స్టాప్‌ను ఏర్పాటు చేయాలి



ప్రజాపక్షం/నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని పాకాల్ రోడ్డులోని మెడికల్ కళాశాల, జనరల్ ఆస్పత్రి వద్దకు పాకాల్, కొత్తగూడ వెళ్లే ఆర్టీసి బస్సులు ఆగేలా చూడాలని, ఒక రిక్వెస్ట్ బస్టాండ్‌ను ఏర్పాటుచేయాలని వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్, జిల్లా వినియోగదారుల ఫుడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్,స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడుబెజ్జంకి ప్రభాకర్‌లు అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వరంగల్ జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కమిటీ మరియు స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరెడ్డికి కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజి, ప్రభుత్వజనరల్ ఆస్పత్రి కి రవాణా సదుపాయాలు లేక రోగులు, వారి బంధువులు, డాక్టర్ లను కలవడానికి ఆసుపత్రికి చేరుకోవడానికి రవాణా సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రైవేటు వాహనాలు ఆటోలకు రూ. 200 వరకు చెల్లించలేక బీద రోగులు వారి బంధువులు ఆర్థికంగా భౌతికంగా చాలా నష్టపోతున్నారన్నారు. ఈవిషయమై ఎమ్మెల్యే మాధవ రెడ్డి కలిసి ఆర్టీసీ రిక్వెస్ట్ బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పాకాల్ రోడ్ కు ఇరువైపులా బస్సు షెల్టర్లు షెడ్డులు ఏర్పాటు చేయాలని కోరగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండా బస్సు షెల్టర్లు షెడ్డులు నిర్మిస్తామని, 40 సీట్ల ఒక మినీ బస్సును కూడా అప్ అండ్ డౌన్, నర్సంపేట పాత దావఖాన నుండి మెడికల్ కాలేజీ వరకు నడిపిస్తామన్నారు. పాకాల కొత్తగూడ కు వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు బస్సులు ఆపాలని ఆర్టీసీ వారికి ఆదేశిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆర్టీసీ డిఎం ప్రసూనలక్ష్మి కూడా తప్పనిసరిగా మెడికల్ కాలేజీ జిల్లా ఆస్పత్రి వద్ద బస్సు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ఆపుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కన్వీనర్, ప్రతిభా సంస్థ ప్రతినిధి బోయిని వెంకటస్వామి, విజిలెన్స్ కమిటీ మెంబర్స్ నాగెల్లి సారంగం, యాదగిరి, వెంకటాచారి, సొల్లేటి సంపత్, వేల్పుల కృష్ణ, మొగిలిచర్ల రాము, బండి రమేష్, వేముల సాంబయ్య, కొమురయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు ఎస్‌బిఐఆర్‌ఎస్ఇటిఐ శిక్షణ

ప్రజాపక్షం/నెక్కొండ : మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలనే లక్ష్యంతో ఎస్‌బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఎస్‌బిఐఆర్‌ఎస్ఇటిఐ ఆధ్వర్యంలో మగ్గమ్ వర్క్, ఎంబ్రాయిడరీ డిజైన్లపై ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ శిక్షణలో మగ్గం వర్క్, ఎంబ్రాయిడరీ, బ్లౌజ్ డిజైన్లు, టైలరింగ్, బ్యూటీ పార్లర్, హ్యాండ్ వర్క్, ఫ్యాబ్రిక్ డిజైనింగ్ తదితర నైపుణ్యాలపై పూర్తి స్థాయి అవగాహన కల్పించనున్నారు. మొత్తం 19 రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు శిక్షణతో పాటు భోజనం, వసతి పూర్తిగా ఉచితంగా అందించనున్నారు. నిర్వాహకులలో ఒకరైన కిషోర్ తెలిపారు. గ్రామీణ మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా నిలదొక్కుకునేలా ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. ఆసక్తి గల మహిళలు 05 ఫిబ్రవరి 2026 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 9704056522, 9849307873 నంబర్లలో సంప్రదించాలని ఆయన తెలిపారు

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

సర్పంచ్ యాకయ్య

ప్రజాపక్షం/రాయపర్తి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సర్పంచ్ రాయిని యాకయ్య అన్నారు. గురువారం మండలంలోని కొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సిఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యూసఫ్ ఖాన్, వార్డు సభ్యులు ప్రకాష్, పెండ్లి రవీందర్, పాఠశాల హెచ్ఎం పద్మ లత, ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, ఆచార్య, సత్యనారాయణ, రఘు, శ్యాంసుందర్, బోజియా నాయక్, స్వామి, శివకృష్ణ, రాజు సార్, శ్రీదేవి, అనిత రాణి, ఉషారాణి, రమ, ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు, పాల్గొన్నారు.

## బ్రిలియంట్ హైస్కూల్‌లో స్పోర్ట్స్ తిరంగ వేడుకలు ప్రారంభం

ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : వార్షిక క్రీడా పోటీలు స్పోర్ట్స్ తిరంగ గురువారం కరీమాబాద్‌లోని బ్రిలియంట్ హైస్కూల్‌లో ప్రారంభమయ్యింది. దీనిని తెలంగాణ జూడో అసోసియేషన్ అధ్యక్షుడు, ఒలంపిక్స్ జనరల్ సెక్రటరీ బి కైలాష్ యాదవ్ ప్రారంభించారు. ఇది క్రీడలను ప్రోత్సహించే ఒక గొప్ప వేడుక అని ఆయన అన్నారు. ఇక్కడ విద్యార్థులు తమ జీవితంలో క్రీడలు, ఆటల పట్ల తగినంత ప్రేరణ పొందుతారని, పాఠశాల పిల్లలను ఏ స్థాయి వరకు అయినా ప్రోత్సహించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి, వరంగల్ బేస్ బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మైదం కుమార్, వరంగల్ కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ఎండి అక్తర్ పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన అద్భుతమైన మార్చ్ ఫాస్ట్, డంబుల్ డ్యాన్స్, లెజుమ్ డ్యాన్స్, హౌస్ మార్చ్ ఫాస్ట్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను అందరూ అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు అవినాష్, బండి మోహన్, ఇన్‌చార్జి రజిని, పిఈటీ రంజిత్ తమ విద్యార్థుల గొప్ప ప్రదర్శనలకు గర్వంగా భావించి 2026 వార్షిక క్రీడా సమావేశాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఖో ఖో, కబడ్డీ, క్రికెట్, రన్నింగ్, వాలీబాల్, ఇతర ఆటలు అందులో నిర్వహించబడతాయని, 4 హౌస్‌ల మధ్య వారం రోజుల పాటు పోటీలు నిర్వహించి ఒక ఓవరాల్ ఛాంపియన్ బహుమతి ఇవ్వబడుతుందని వారు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన సూర్య

ప్రజాపక్షం/మంగపేట : మండలంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు సీతక్క తనయుడు కుంజా సూర్య పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మండల కేంద్రంలోని తిమ్మంపేట గ్రామములో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య తండ్రి దశదిన కర్మలకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే కొత్త మల్లూరు గ్రామానికి చెందిన చిరుకూరి నరేష్ మరణించగా వారి దశదిన కర్మలకు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. నీలాద్రిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సామ లక్ష్మి మరణించగా మృత దేహానికి నివాళి అర్పించి తిమ్మంపేట గ్రామానికి చెందిన రవి గుప్త సంవత్సరీక కార్యక్రమానికి హాజరయ్యి కుటుంబాన్ని పరామర్శించారు. తిమ్మంపేట గ్రామానికి చెందిన లొట్టి నాగయ్య బొంబోతుల సమ్మక్క మరణించగా వారి కుటుంబాలని పరామర్శించారు. ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు జయరామ్ రెడ్డి, జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్వలాభం కోసమే హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలిపేందుకు మంత్రి కుట్ర

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** హుస్నాబాద్ ను కరీంనగర్‌లో కలుపుతామని పదే పదే చెపుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తన స్వలాభం కోసం చెస్తున్న కుట్రలో భాగమని కరీంనగర్‌లో కలపమని ఎవరైన అడుతున్నారా అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌బాబు ప్రశ్నించారు. గురువారం అయన హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల బాకీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తు పట్టణంలో బాకీ కార్డులను ఇంటింట పంచుతూ బిఆర్ ఎస్ పార్టీ నేతలతో కలిసి ముదస్తు మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ గతంలో హుస్నాబాద్, అక్కన్నపేట ,కొహెద మండలాలను అశాస్త్రీయంగా ప్రజల అకాంక్షలకు విరుద్ధంగా సిద్దిపేట జిల్లాలో కలిపారని మంత్రి పొన్నం ప్రభాకర్ మట్లాడటం అయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. గ్రామాల వారిగా సభలు నిర్వహించి ప్రజల అకాంక్ష మేరకే సిద్దిపేటలో కలిపారని తెలిపారు. హుస్నాబాద్‌ను ఏ జిల్లాలో కలిపిన మాకు



అర్థిహో, ఏ సీ పి కార్యాలయం ఉంటే చాలని అనాడు అన్న మాట కాంగ్రెస్ నాయకులు గుర్తు చేసుకోవాలని కోరారు. బిఆర్ ఎస్ ప్రభుత్వంలో నా పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనులు తప్ప మీరు ఏమీ చేశారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు ఎంతో మంది పేదలకు అన్ని రకాల వైద్యసేవలు అందించాలనే సంకల్పంతో నూతన అసుపత్రి భవనం కడితే మంత్రి తన స్వర్థ రాజకీయం కోసం ఉన్న కొత్త భవనం కూల్చడం ఎంత వరకు మంచితదని ప్రశ్నించారు. బిఆర్ ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన ఐవోస్ , నూతన మున్సిపల్ భవన్ డి ఇ , ఏసీపి కార్యాలయం తో పాటు పాల్‌టెక్నిక్ కాలేజ , గ్రామా గ్రామాన సీసీ రోడ్లు, డ్రేనేజిలు , పక్క పంచాయితీ భవనాలు లాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. బిఆర్ ఎస్ ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టిన భవనాలకు ప్రారంబోత్సవాలు చేసుకుని మేము అభివృద్ధి చేశామంటే ఏవ్వరు నమ్మరని గుర్తు చేశారు. ముందు మీరు ఎన్నికల ఇచ్చిన హామీలు కళ్యాణలక్ష్మి తులం బంగారం, మహిళలకు 2వేల ఐదు వందలు, గ్యాస్ 500వందల సబ్సిడి, రైతు బంధు, రైతు రుణమాఫీలాంటి పథకాలను పూర్తి గా ఎందుకు అమలు చేయలేదని నిలధీశారు. పట్టణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే త్వరలో పట్టణంలో జరుగబోవు మున్సిపల్ ఎన్నికల్లో కారు జోరు చూస్తారని జెండ ఏగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్టణ అధ్యక్షుడు అన్వర్‌పాష, ఐలేని మల్లికార్జున్‌రెడ్డిమాజీ ఎంపిపి లక్ష్మి బీలునాయక్, మానస, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ తిరుపతిరెడ్డి బొజురవిందర్, బొల్లిశెట్టి సుధాకర్, క్రాంతిరెడ్డి, శ్రీనివాస్, రాములు,,బండి పుష్ప, తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో ఘనంగా సీతారామచంద్రుల కల్యాణం

**ప్రజాపక్షం/సిద్దిపేట:** లోక కల్యాణార్థం సిద్దిపేటలో సీతారామచంద్రుల కల్యాణం గురువారం ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సుభాష్‌రోడ్డు, శివం కాంప్లెక్స్, సుభాష్ రోడ్డు దుకాణ సముదాయం ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం నిర్వహణ కమిటీ, మున్సిపల్ కౌన్సిలర్ దీప్తినాగరాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారామచంద్రుల కల్యాణం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో బాలరాముడు ప్రాణ ప్రతిష్ట జరిగి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగాన్ని పురస్కరించుకొని లోక కల్యాణార్థం సీతారామచంద్రస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. సీతారామచంద్రస్వామి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని ఆకాంక్షించారు. కల్యాణ మహోత్సవంలో మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## లక్డారం క్వారీ ప్రజాభిప్రాయ సమావేశం వివాదాస్పదం

**ప్రజాపక్షం/పటాన్‌చెరు:** సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్డారం గ్రామంలో రఫ్ స్టోన్ రోడ్డు ,మెటల్ క్వారీ ఏర్పాటుకు సంబంధించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ వివాదాస్పదంగా మారింది .జిల్లా డిప్యూటీ కలెక్టర్ మాదురి ,జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ విజయ లక్ష్మి సమక్షంలో జరిగిన సమావేశంలో గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరు కాలేదు. కొంది మంది గ్రామస్థులు క్రషర్‌కు వ్యతిరేకం. సమావేశానికి హాజరైన కొంది మంది గ్రామస్థులు మాత్రం క్రషర్ ఏర్పాటు వద్దని స్పష్టంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. రామచంద్రాపురం ఏసిపి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎన్జీఓలు ఎక్కువ గ్రామ ప్రజల అభిప్రాయం పక్కన పెట్టారా? గ్రామస్థుల కంటే ఎక్కువగా ఎన్జీఓలతోనే సమావేశం కిలకిటాడినట్లు సమాచారం . గ్రామ ప్రజల అభిప్రాయాన్ని పక్కనపెట్టి ఎన్జీఓల అభిప్రాయాన్నిపరిగణకోకి తీసుకున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## సైన్స్ ఫెయిర్‌ని విద్యార్థులు, ఉపాధ్యాయులతో విజయవంతం




**ప్రజాపక్షం/ సంగారెడ్డి:** కొల్లూరు క్యాంపెస్‌లోని గాడియం స్కూల్ లో నిర్వహించబడుతున్న సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ నాలుగో రోజు కూడా విద్యార్థులు ,ఉపాధ్యాయులు ,సందర్శకుల ఉత్సాహభరితముగా పాల్గొని విజయవంతంగా కొనసాగింది. నాలుగో రోజులో విద్యార్థులు తమ సృజనాత్మక సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించడంలో విస్తృత ప్రజా ఆకర్ష పొందింది సందర్శక విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో కలిసి ప్రదర్శనల నుగమనించి విశ్లేషించి వాటి నుంచి నేర్చుకునేందుకు ఆసక్తి చేపించారు. విద్యార్థులు సృజనాత్మక ప్రశ్నలు అడగడంలో ముందుండి ఇచ్చిన వివరణలతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఆసక్తి విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభ వెలికి తీసింది. ఈ సైన్స్ పెయిర్ స్పేస్ ఆన్ వీల్స్ మహిళల రక్షణ జాకెట్ బోటనవేలు, మద్రతో ఓటింగ్ విదానం స్మార్ట్ వ్యవసాయం వంటి ఉత్సాహభరిత అంశాలతో కూడిన అద్భుతమైన ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. ఎన్‌జిఓలు ఏర్పాటు చేసి స్టాళ్లు కూడా ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి. ఆకుల కళ (లీఫ్ ఆర్ట్ ) జన విజ్ఞాన వేదిక సభ్యుల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన మూడనమ్మకాలపై అవగాహన కల్పించే ప్రదర్శనలు ఇందులో బాగంగా ఉన్నాయి. హోప్ ఎమర్జెన్సీ అలారం అనే అత్యంత ఉపయోగకరమైన ప్రాజెక్ట్ కూడా ప్రత్యేకంగా ఆకట్టుకుంది. సెంట్ పిటర్స్ స్కూల్ కు చెందిన ప్రశ్నిస్తే మాట్లాడుతూ హోప్ ఎమర్జెన్సీ అలారం ప్రాజెక్టు తనకు చాలా నచ్చిందని తెలిపింది. ఒంటరిగా నివసించే వ్యక్తులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఎవరికైనా నేలపై పడిపోయినప్పుడు ఇది ఆటోమేటిక్ గా పోలీసులకు అలారం పంపుతుందని వివరించింది. ఈ ప్రదర్శనలు శాస్త్రీయ ఆలోచన సృజనాత్మకత ,సమస్యల పరిష్కార నైపుణ్యాలపై బలమైన దృష్టిని ప్రతిబింబిచాయి వాస్తవ జీవన సవాళ్లకు పరిష్కారాలను చూపించే భావనలు ఇందులో ప్రధానంగా కనిపించాయి. ఎస్ఐఎస్ఎఫ్ 2026 నాలుగో రోజు కూడా ప్రశంసినీయమైన స్పందనతో ముగిసింది. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు ఆరు జిల్లాల నుంచి సుమారు 11వేల మంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ విధంగా ఎస్ఐఎస్ఎఫ్ 2026 విద్యార్థుల ఊహాశక్తిని పెంపొందిస్తూ అద్భుతమైన ప్రాజెక్టుల ద్వారా అనుభావత్మక అభ్యాసాన్ని మరింత బలపరిచింది.

## బొక్కెల గూడెంలో పశుగ్రాసాభివృద్ధి

**ప్రజాపక్షం/ హత్నూర:** హత్నూర మండల పరిధిలోని సంస్థ ,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ హేమలత పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్స లో లేగ దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది. సందర్భంగా డాక్టర్ హేమలతా మాట్లాడుతూ పాడి రైతులకు పశువు ప్రసవించిన మూడు మాసాలకు తప్పకుండా మళ్లీ ఎద సూది వేసుకోవాలన అని ఇలాగేతే కడుపులో దూడ పెరగాలి కాళ్ల కింద దూడ ఉండాలి రైతుకు పాలు ఇయ్యాలి ఈ విధంగా పాడి రైతులకు డాక్టర్ సలహా మేరకు పాటించినట్లయితే ఎ ఎకరా భూమిలో పంట విలువతో సమానమని ,దూడ పుట్టిన పదిరోజులకు ఒక సారి నట్టల మందు వేసుకోవలని అటు తరువాత నెలకు ఒకసారి క్రమం తప్పకుండా ఐదు మాసీలు వేసుకున్నట్లయితే దూడల మరణాలు 70 శాతం తగ్గించి వాళ్లమపుతామన్నారు. రైతుకు పాల నుంచి ఆదాయం ఎంత ముఖ్యమో దానికి పుట్టిన లేక దూడ కూడా అంతే ముఖ్యమని అది కూడా ఆదాయమే అని నేటి దూడలే రేపటి పాడి పశువులు అవుతాయని గోపాల మిత్రుల యొక్క సేవలు వినియోగించుకోవలన్నారు. ఈ కార్యాక్రమంలో గుండ్ల మాచనూర్ సర్పంచ్ శ్రీహరి , మాట్లాడుతూ మా



గ్రామంలో పాడిపశువుల చాలా ఉన్నాయని గుండ్ల మాచనూరు బొక్కల గూడెం గ్రామ పంచాయతీలో తీర్మాణం చేసి తప్పకుండా ఏర్పాటు చేస్తానని పాడి రైతులకు ఈ రోజు జరిగినటువంటి ఉచిత పశు వైద్య శిబిరంలో సర్పంచ్ శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి, మాట్లాడుతూ గోపుసేవయే గోమాత సేవగా బావించాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ చెనగళ్ల అర్జునయ్య, సిబ్బంది మాదుసూదన్ బియల్ ఓ బి.సుదాకర్, జి.నాగేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సహకారంతో గ్రామాలు అభివృద్ధి : కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/రేగోడ్:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రా జనర్సింహ సహకారంతో మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి .రుగుతుందని రైకోడ్ టి పిసిసి మెంబర్ మున్నూరు కిషన్ అన్నారు గురువారం రేగోడ్ గ్రామపంచాయతీ వద్ద మహిళా సమైక్య భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో పట్టి పల్లి మార్కెట్ క మిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా మాజీ కోఆప్షన్ చోటు మియా మాజీ ఎ ంపిటిసి నరేందర్ మల్లికార్జున్ కృష్ణ హరీష్ తదితరులు ఉన్నారు.

## క్రీడలతో శరీర దృఢత్వం, మానసిక ఉల్లాసం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**మండల పరిధిలోని చిల్వర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో జనవరి 26 స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటల పోటీలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. ఈ పోటీలు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత తెలిపారు. విద్యార్థులకు కబడ్డీ కోకో, వాలీబాల్, రన్నింగ్ తదితర పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటి సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు క్రీడా పోటీలు**

**అల్లాదుర్గం:**రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా ఎస్సీ బాలుర వసతి గృహంలో గురువారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. హా స్టల్ వార్డెన్ కిషోర్ జోషి ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు రన్నింగ్, కోకో, కబడ్డీ తదితర ఆటల పోటీలను నిర్వహించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు రిపబ్లిక్ డే ఉత్సవాలలో బహుమతు అందించారు.

## స్వంత ఖర్చులతో పొలాల్లోకి రోడ్డు ఏర్పాటు

**ప్రజాపక్షం/పాపన్నపేట:**స్థానిక సర్పంచ్ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం రైతుల కోసం వ్యవసాయ పొలాల్లోకి స్వంత నిధులతో రోడ్ ఏర్పాటు కోసం గురువారం బాచారం సర్పంచ్ పవిత్ర దుర్గయ్య పనులు ప్రారంభించారు. మండల పరిధిలోని బాచారంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నుండి పోచమ్మ ఆలయం ముందు నుండి వ్యవసాయ పొలాల్లోకి ఒక కిలోమీటర్ వరకు సుమారు రెండు లక్షల వ్యయంతో రోడ్డును ఏర్పాటు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో పొలాల్లోకి వెళ్లడానికి చాలా ఇబ్బందిగా ఉండేదన్నారు. ఈ రోడ్డుతో రైతుల సమస్య తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు మాజీ ఎంపిపి శ్రీశైలం బిఆర్ఎస్‌లో చేరిక

**ప్రజాపక్షం/పటాన్‌చెరు:** హరీష్‌రావు సమక్షంలో పటాన్‌చెరు మాజీ ఎంపిపి శ్రీశైలం యాదవ్ మాజీ జడ్పీటీసీ మండల ఇంచార్జీ గడీల శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరారు. మాజీ మంత్రి హరీష్‌రావు నివాసంలో గురువారం ఉదయం జరిగిన కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ ఎంపిపి శ్రీశైలం యాదవ్ రుద్రారం పాక్స్ చైర్మన్ పాండు ,మాజీ పాక్స్ చైర్మన్ నలగండ్ల వెంకటరెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పటాన్ చెరు మాజీ జెడ్పిటీసీ మండల ఇంచార్జీ గడీల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇస్నాపూర్ మున్సిపాల్ పరిధిలోని చిట్కుల్ రుద్రారం ప్రాంతాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ బూరగారి వెంకట్ రెడ్డి ,బీఆర్ఎస్ వీఆర్వి నాయకులు మేరాజ్‌ఖాన్, చిట్కుల్ రుద్రారం ,గ్రామాల బీఆర్ఎస్ నాయకులు నియోజవర్గ ఇంచార్జీ ఆదర్శ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గామశాఖ అధ్యక్షుడిగా సాంబరాజు

**ప్రజాపక్షం/తరిగొప్పుల :** మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షునిగా ముత్త సాంబరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నీల రాజు, యూత్ అధ్యక్షులుగా నీల సంపత్, ఉపాధ్యక్షులుగా ప్రశాంత్, ఎన్ఎస్ఐ అధ్యక్షులుగా రాజు, బీసీ సెల్ అధ్యక్షులుగా బాలగోని శ్రీనును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరక్టర్ పోసిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇంద్రారెడ్డి, భీమ నాయక్, సుధాకర్, రమేష్, సూర్య నాయక్, గాలయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక ఓటరు ప్రతిజ్ఞ

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** జిల్లా వ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవం ఈ నెల 23న సామూహిక ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో తప్పనిసరిగా సామూహక ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రజా భాగస్వామ్యంతో నిర్వహించి విజయవంతం చేయాలన్నారు.

## సిడబ్ల్యూపిఆర్ఎస్ బృందం పరీక్షలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీని సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేసన్ నిపుణులు గురువారం పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా కుంగిన పిల్లర్లను అనువణువూ పరీక్షించి నివేదిక ఇవ్వన్నుట్లు తెలిపారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఆదేశాల మేరకు పరీక్షలు న్విహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నిపుణులు పాల్గొన్నారు.

## చేనేతకు రుణమాఫీ

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** తెలంగాణ ప్రభుత్వ ఋణమాఫీ పథకం కింద వ్యక్తిగత చేనేత కార్మికులకు మూలధనం కింద జాతీయ, డీసీసీబీ బ్యాంకు నందు 01.04.2017 నుంచి 31.03.2024 వరకు తీసుకున్న రుణాలకు సంబంధించి రూ.1లక్ష వరకు మాఫీ చేసేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందని చేనేత జౌళి శాఖ జిల్లా సహాయ సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత ఋణమాఫీ పథకం కింద మొదటి విడుతగా జిల్లాలోని 104 మంది లబ్దిదారులకు రూ.1,00,85,000లను వారి బ్యాంకు ఖాతాలందు జమచేయడం జరిగిందన్నారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్‌లో విజేతలు

**ప్రజాపక్షం/రేగోడ్ :** మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ టాలెంటె టెస్ట్ లో టి.లింగంపల్లి పాఠశాలకు ఇంగ్లీష్ దేవి తెలుగు మీడియంలో భవాని, నందిని విజయం సాధించారు ఉపాధ్యాయులు,టి.లింగంపల్లి సర్పంచ్ అనంద్ అభిమానించారు ఈకార్యక్రంలో తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/తరిగొప్పుల :** ప్రజల ఆదరణ కలిగిన పత్రిక ప్రజాపక్షం అని పోతారం గ్రామ సర్పంచ్ సుంకు అంజయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తాలో ప్రజాపక్షం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ ప్రజల గొంతుగా వినిపిస్తున్న ఏకైక పత్రిక ప్రజాపక్షం అని అన్నారు. నిజాలను నిర్భయంగా రాసి ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి ప్రజా వారధిగా తీసుకువెళుతుందన్నారు. ప్రజా సమస్యలపై పరిష్కారానికి దోహదపడే విధంగా ప్రజాపక్షం పత్రిక మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిలువేరు లింగం, దామెర ప్రభుదాస్, మధుసూధన్‌రెడ్డి, సురేందర్, సత్తయ్య, నరహరి, తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**ప్రజాపక్షం/దేవరుప్పుల :** మండలంలోని రాంబోజి గూడెం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 65 పశువులను తీసుకురాగా వాటిని డా. స్వర్ణ శిల్ప గర్భకోశ వ్యాధి నిర్ధారణ చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో చూడి నిలువని పశువులను క్యాంపులో వ్యాధి నిర్ధారణ చేయించుకుని పాడి రైతులు చూడు నిలిచే విధంగా చూసుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ క్యాంపులను రైతులు సద్వినియోగం చేసుకుని పశువుల సమస్యలను పరిష్కరించుకుని వాటి పాల ఉత్పత్తి పెంచే విధంగా చూసుకోవాలని పాడి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్ జయపాల్‌రెడ్డి, వీఎల్‌వో వెంకటేశ్వర్లు, గోపాల మిత్రులు రమేష్, వీరస్వామి, గ్రామ వార్డు మెంబర్లు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

# గూడూరులో ఎస్‌బిఐ సేవలు



**ప్రజాపక్షం/గూడూరు :** గూడూరు మండలానికి ఎస్బిఐ బ్యాంక్ తీసుకొచ్చే బాధ్యత నాది అని పలుమార్లు హామీ ఇచ్చి ఈరోజు ఎస్బిఐ సేవలను గూడూరు మండల కేంద్రానికి తీసుకొచ్చారని మరి దానిని కాపాడుకునే బాధ్యత అకౌంటు దారులుగా ఉన్న మీకే ఉందని ఎస్టి కమిషన్ జాతీయ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు.గురువారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో నూతన ఎస్బిఐ బ్యాంక్ సేవలను ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువ శాతం ప్రజలు ఉపయోగించే బ్యాంకు ఏదైనా ఉందంటే అది ఎస్బిఐ అని గత కొన్ని సంవత్సరాలుగా ఎస్బిఐ బ్యాంకు సేవలు కోసం వెళ్తే జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ లేకపోతే నర్సంపేట ప్రాంతాలకు వెళ్లి సేవలను పోందే వారిని నేడు ఆ ఇబ్బందిని తోలగిస్తూ మన గూడూరు మండల కేంద్రంలోని ఎస్బిఐ సేవలను ఖాతాదారులు పోందవచ్చని అన్నా రు. ఈసందర్భంగా ఎస్బిఐ బ్యాంకులో నూతనంగా అకౌం ట్లో తీసుకొని అధికమైన డిపాజిట్లను చేస్తూ బ్యాంకు లోన్లు బ్యాంకు నుంచి వచ్చే సదుపాయాలను పోందుకొని మన బ్యాంకు ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని ఆయన సూచించారు. ఎవరైనా లోన్ తీసుకోని చెక్ బౌన్సులు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీ పైనే ఉందని ఏజెన్సీలో వచ్చే కస్టమర్లకు బ్యాంక్ అధికారులు అర్ధమయ్యే రీతీలో సమాచారం ఇవ్వాలని ఆయన బ్యాంక్ అధికారులకు సూచించారు.

## కెయు మహిళా ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో ప్రతి ఏటా జనవరి మొదటి శనివారం నిర్వహించుతున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈనెల 24న నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. బిక్షాలు తెలిపారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయం ఉపకులపతి కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రర్ వల్లూరి రామచంద్రం పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమ జూనియర్ విద్యార్థినిలకు దిశ నిర్దేశాలను చేస్తారు. పూర్వ విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు ఎలా సాధించాలి ఏదైనా కంపెనీలో ప్లేస్మెంట్ కి ఎలా ప్రిపరేషన్ కావాలి అనే దానిపై, ప్రస్తుత నడుస్తున్న ట్రెండ్ గ్రూపుల గూర్చి కులక్షంగా వివరిస్తారు. అంతే కాకుండా వారి యొక్క అనుభవాలను కూడా వివరిస్తారు. ఈ సమ్మేళనం ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభం నుండి ఆనవాయితీగా వస్తున్నదని ప్రిన్సిపాల్ తెలిపారు. సమ్మేళన కన్వీనర్ పి.వి. వైష్ణవి, డీన్ స్టూడెంట్స్ ఎఫైర్స్ ఎమ్. ఇస్తారి, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఎమ్. సదానందం, అకాడమీ కోఆర్డినేటర్స్ డాక్టర్ టి. అర్చన, వేణుగోపాల్ రెడ్డి పాల్గొంటారని, ఈ సమ్మేళనానికి విద్యార్థులు, బోధన, బోధ నేతర ఉద్యోగులు అందరూ మహిళ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్‌కి ఉదయం 10 గంటలకి హాజరు అవ్వాలని డాక్టర్ కె. బిక్షాలు కోరారు కోరారు.



## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**ప్రజాపక్షం/రేగోడ్ :** మండల కేంద్రంలోని టి.లింగంపల్లి బగిలి బద్రప్ప పంతులు స్మారకార్థం నిర్వహించిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సం సందర్భంగా బగిలి శేఖర్ పాఠశాల విద్యర్థులకు క్రిడాల పోటీలు ప్రారంభించారు ఈ కార్యక్రంలో బగిలి శ్రీనివాస్ శంకరప్ప సర్పంచ్ అనంద్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## మొబైల్ పోన్లు బాధితులకు అప్పగింత



**ప్రజాపక్షం – జనగామ :** సిఇఐఆర్ పోర్టల్ ద్వారా దొంగిలించిన మొబైల్ ఫోన్లను ట్రేసింగ్ చేసిన పోలీసులు వాటిని బాధితులకు అప్పగించారు. గురువారం జనగామలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సుమారు 50 మంది బాధితులు ఫోన్లు దొంగిలించబడగా వాటిని పట్టుకొని బాధితులకు అందజేరు. వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఎసిపి పండరి చేతన్‌ను బాధితులకు అప్పగించి పోన్లు దొంగిలించన నేపథ్యంలో వాటిని ఎలా పట్టుకోవచ్చు అనే విషయాలను వివరించారు. ఫోన్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 1 నుండి 31 వరకు జరుగనున్నాయని ఆర్టిసి డిపో మేనేజర్ స్వాతి తెలిపారు. ఉత్సవాలలో భాగంగా లింగాలఘనపురం మండలంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు రోడ్ సేఫ్టీ మీద వ్యాస రచన నిర్వహించి ముగ్గురిని విజేతలుగా నిర్ణయించి వారికి బహుమతులను కూడా అందించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ అందరు కూడా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి క్షేమంగా ప్రయాణాలు కొనసాగించాలన్నారు. ప్రానం అన్నింటికన్నా విలువైనదని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఆఫీస్ సూపరిండెంట్ యాదమణి రావు, ఏడీసీ ఎం ఉప్పలయ్య, స్కూల్ ప్రిన్సిపల్ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

## మెటీరియల్స్ పంపిణీ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండలంలోని హిమ్మత్‌నగర్‌లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్స్‌ను హిమ్మత్‌నగర్ వాలీబాల్ యూత్ ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. యువత సొంత ఖర్చులతో విద్యార్థులకు సహాయం అందించడం అభినందనీయమని పాఠశాల హెచ్ఎం మంగు జయప్రకాష్ అన్నారు.గ్రామాభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి యువత కృషి చేస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు పిట్టల నాగరాజు, మల్లన్న, వెంకటేష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌ను కలసిన నాయకులు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** బచ్చన్నపేట మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఇంద్రపల్లి హుస్సేన్‌ను గురువారం మండలానికి చెందిన పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. శ్రీసాయి ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు ఇరుగు సిద్దులు, మాజీ ఎంపిటిసి ఆల్వాల ఎల్లయ్య ఆయనకు పుష్పగుచ్చమందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చాట్ల డానియల్, తాండ్ర కరుణాకర్, ఆల్వాల అజయ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతో ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమని ఎంఇఒ రఘునందన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో హిందీ పండిట్ ఎర్ర నాగయ్య పదవీ విరమణ వేడుక గురువారం ఘనంగా జరిగింది. పాఠశాల హెచ్ఎం పద్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాగయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. తాను చదువుకున్న పాఠశాలలోనే ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటైర్ కావడం విశేషమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు అంచూరి సురేష్, వేణుగోపాల్, సీతారామయ్య, రామారావు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.